ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :109 శుక్రవారం ఫిబ్రవరి 13 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## ప్రేమకు సాన్నిహిత్యపు ముద్ర... నమ్మకానికి మౌన సంకేతం



- భావోద్వేగాలను దగ్గర చేసే క్షణం అనుబంధాలను బలపరిచే రోజు

ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): ప్రేమను చెప్పడానికి పదాలు చాలనిపించే సందర్భాలు ఎన్నో ఉంటాయి. కానీ కొన్ని క్షణాల్లో మాటలకంటే భావాలు గొప్పగా మాట్లాడుతాయి. అలాంటి భావ ప్రకటనకు ప్రతీకగా నిలిచిన రోజే కిస్ దినం. ప్రేమ వారంలో చివరి ముందు రోజుగా గుర్తింపు పొందిన ఈ రోజు, ప్రేమను మరింత సాన్నిహిత్యంగా వ్యక్తపరచే సందర్భంగా మారింది. కిస్ అనేది కేవలం శారీరక చర్య కాదు. అది ఇద్దరి మధ్య ఉన్న నమ్మకం, ఆప్యాయత, గౌరవానికి ముద్ర. కిస్ అంటే చాలామంది ప్రేమికుల మధ్య ఉన్న భావనగా మాత్రమే భావిస్తారు. కానీ అది అంతకంటే విస్తృతమైన అర్థం కలిగి ఉంది. తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే ముద్దు, పెద్దలు చిన్నవారికి ఇచ్చే ఆశీర్వాదం, స్నేహితులు సంతోషాన్ని పంచుకునే సందర్భంలో చూపే ఆప్యాయత ఇవన్నీ ప్రేమకు రూపాలే. కిస్ దినం ఈ విస్తృత భావనను గుర్తు చేస్తుంది. ప్రేమ అనేది ఒకే రూపంలో ఉండదని, అనేక రూపాల్లో వ్యక్తమవుతుందని తెలియజే స్తుంది. సంబంధాల్లో నమ్మకం ఎంతో కీలకం. ఆ నమ్మకాన్ని బలపరచే చిన్న సంకేతమే కిస్. ఒక చిన్న ముద్దు కూడా "నువ్వు నాకు ముఖ్యమైనవాడివి" అన్న సందేశాన్ని మౌనంగా చెబుతుంది. బాధలో ఉన్నప్పుడు ఇచ్చే ముద్దు ధైర్యాన్ని ఇస్తుంది. ఆనంద సమయంలో ఇచ్చే ముద్దు ఆ క్షణాన్ని మరింత మధురంగా మారుస్తుంది. అందుకే ఈ రోజు అనుబంధాల్లోని సాన్నిహిత్యాన్ని మరింత దగ్గర చేస్తుంది. ప్రేమ అనేది కేవలం ఉత్సాహం కాదు. అది బాధ్యత కూడా. ఒకరినొకరు అర్థం

2

## రూ.2200 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

- 11 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- మొండికుంట చెరువు చుట్టూ ఆక్రమణల తొలగింపు
- వందల షెడ్లు, దుకాణాల తొలగింపు





హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): మాధాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సమీపంలో హైడ్రా గురువారం భారీ ఆపరేషన్ చేపట్టింది. మొండికుంట చెరువుతో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిపై సాగుతున్న ఆక్రమణలను తొలగించి సుమారు 11 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. ఈ భూమి విలువ దాదాపు రూ. 2200 కోట్లుగా అంచనా వేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని సర్వే నంబరు 53లోని మొండికుంట, సర్వే నంబరు 55లోని ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆలయాన్ని హద్దుగా చూపిస్తూ ఆక్రమణలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఆలయం చుట్టూ మెకానిక్ షెడ్లు, ఇనుము దుకాణాలు, ఇతర తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసి 30కి పైగా దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈ షాపుల ద్వారా నెలకు లక్షల్లో అద్దెలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. జనవరి 31న నిర్వహించిన విచారణలో రెవెన్యూ అధికారులు ఆక్రమణలు జరిగాయని స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా కూడా అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు నిర్ధారించారు. ఆక్రమణదారులకు ముందుగా సమాచారం ఇచ్చి గడువు ఇచ్చిన అనంతరం గురువారం భారీ బందోబస్తు మధ్య వందల తాత్కాలిక షెడ్లు తొలగించారు. మొండికుంట చెరువును కాపాడినందుకు స్థానికులు హైడ్రా చర్యలను అభినందించారు. స్వాధీనం చేసిన భూమిలో పార్కులు అభివృద్ధి చేయాలని, చెరువును సుందరీకరించాలని హైడ్రా అధికారులను కోరారు.

## జాతీయ మహిళా దినోత్సవం



**-సమానత్వం కోసం సాగుతున్న పోరాటం....సాధికారత దిశగా భారత ప్రయాణం**

**- మహిళ బలపడితేనే సమాజం బలపడుతుంది**

ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): భారతదేశ చరిత్రను తిరగేసినా, ఆధునిక భారతాన్ని పరిశీలించినా ప్రతి దశలో మహిళల పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. కుటుంబానికి పునాది వేయడమే కాదు, సమాజానికి దిశానిర్దేశం చేసినవారూ మహిళలే. అయినప్పటికీ సమానత్వం, గౌరవం, అవకాశాల విషయంలో ఇంకా ఎన్నో అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ వాస్తవాన్ని గుర్తు చేస్తూ మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమా నత్వంపై చర్చించేందుకు జరుపుకునే రోజే జాతీయ మహిళా దినోత్సవం. ఇది ఒక ఉత్సవం మాత్రమే కాదు సమాజానికి ఒక ప్రశ్న. మహిళలు నేడు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారు. విద్య, వైద్యం, శాస్త్ర సాంకేతికం, రక్షణ, రాజకీయాలు, క్రీడలు, వ్యాపారం ఏ రంగాన్నైనా పరిశీలిస్తే మహిళల కృషి స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్న మహిళలు ఉన్నారు. మహానగరాల్లో పెద్ద సంస్థలను నడిపిస్తున్న మహిళలు ఉన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి జీవితాన్ని సమతుల్యం చేస్తూ నిలబడుతున్న మహిళల సంఖ్య పెరుగుతోంది. అయినప్పటికీ ఈ ప్రయాణం అంత సులభం కాదు. లింగ వివక్ష ఇప్పటికీ అనేక రూపాల్లో కొనసాగుతోంది. బాలికల విద్యలో అంతరాలు, ఉద్యోగాల్లో అసమాన వేతనాలు, నిం ్ణయాత్మక స్థాయిల్లో తక్కువ ప్రాతినిధ్యంఇవి ఇంకా

2

## ద్విచక్ర వాహన చోరీల... ముఠా అరెస్ట్



- నలుగురు మైనర్లతో పాటు ఏడుగురు అదుపులో
- సుమారు రూ.15 లక్షల విలువైన 15 వాహనాలు స్వాధీనం
- సంగెంసీసీఎస్ సంయుక్త ఆపరేషన్ విజయం

వరంగల్, ఫిబ్రవరి 12 (మన ప్రజాప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధితో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా గురువారం అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లు ఉన్నారు. ముఠా వద్ద నుంచి సుమారు రూ. 15 లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిలో మైనర్లతో పాటు దరాంగుల అంజీ (21), ఉర్సు సంతోష్ (27), జైదా రామకృష్ణ (32) ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా ఒకే ప్రాంతానికి చెందినవారై తరచుగా కలుసుకునే వారు. తక్కువ ఆదాయంతో జీవిస్తూ మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటు పడిన వీరు, డబ్బు అవసరాల కోసం సులభ మార్గంగా వాహన చోరీలను ఎంచుకున్నట్లు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ వెల్లడించారు. నిందితులు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను తాళాలు పగలగొట్టి చోరీ చేసి, హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా దాచే వారు. సుబేదారి, సంగెం, హసన్‌పర్తి, మిల్స్ కాలనీ, ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల

2

## ఓటు వేయలేదని డబ్బులు, కుక్కర్లు తిరిగి అడిగిన అభ్యర్థిపై ఆగ్రహం



- అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఘటన
- అవమానకరంగా మాట్లాడారంటూ ప్రజల ఆగ్రహం
- 'ఇవ్వమని ఎవరడిగారు?" అంటూ నిలదీత

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఓ కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. తనకు ఓటు వేయలేదని ఆరోపిస్తూ ముందుగా పంచిన డబ్బులు, కుక్కర్లు తిరిగి ఇవ్వాలని ప్రజలను కోరినట్లు సమాచారం. స్థానికుల వాదన ప్రకారం, ఓటు వేయలేదని కారణం చూపుతూ అభ్యర్థి అవమానకరంగా మాట్లాడినట్లు ఆరోపించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డబ్బులు, కుక్కర్లు ఇవ్వమని ఎవరడిగారని, ఎందుకు ప్రజలను అవమానిస్తున్నారని స్థానికులు నిలదీశారు. ఈ ఘటనపై వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసి, అనంతరం అవమానకరంగా వ్యవహరించడం తగదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాల్సిన హక్కు అని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై స్థానిక అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రేమకు సాన్నిహిత్యపు ముద్ర... నమ్మకానికి మౌన సంకేతం

మెదటి పేజీ తరువాయి



చేసుకోవడం, గౌరవించడం, పరస్పరం సంరక్షించుకోవడం ఇవే ప్రేమకు మూల సూత్రాలు. కిస్ దినం ఈ విలువలను గుర్తు చేస్తుంది. సాన్నిహిత్యం అంటే గౌరవం ఉండాలని, ప్రేమ అంటే పరస్పర సమ్మతి, విశ్వాసం ఉండాలని స్పష్టంగా తెలియజేస్తుంది. నేటి వేగవంతమైన జీవితంలో భావాలను వ్యక్తపరచడం అరుదవుతోంది. బిజీ జీవితాల్లో మాటలు తగ్గుతున్నాయి. అనుబంధాలు ఉన్నా, వాటిని చూపించే సందర్భాలు తగ్గిపోతున్నాయి. అలాంటి సమయంలో కిస్ దినం ఒక అవకాశంలా మారుతుంది. మనసులోని ప్రేమను స్పష్టంగా తెలియజేయడానికి ఒక క్షణాన్ని ఇస్తుంది. చిన్న అపార్థాలు, దూరాలు ఈ రోజున కరిగిపోవచ్చు.కిస్స్ దినం యువతలో విస్తృతంగా ప్రాచుర్యం పొందినప్పటికీ, దాని వెనుక ఉన్న సందేశం ప్రతి వయసువారికీ వర్తిస్తుంది. ప్రేమను వ్యక్తపరచడానికి ధైర్యం అవసరం. అనుబంధాన్ని నిలబెట్టుకోవడానికి నిబద్ధత అవసరం. ఈ రెండు అంశాలను గుర్తు చేసే రోజే ఇది. ప్రేమను మాటలకే పరిమితం చేయకుండా, అనుభూతిగా మార్చే రోజు. అయితే ఈ సందర్భం మనకు ఒక బాధ్యతను కూడా గుర్తు చేస్తుంది. ప్రేమను గౌరవంతో చూడాలి. సాన్నిహిత్యాన్ని పరస్పర అంగీకారంతో మాత్రమే వ్యక్తపరచాలి. అనుబంధాల్లో గౌరవం, పరిమితి ఉండాలి. ప్రేమ అనేది బలవంతం కాదు, భావోద్వేగ సమ్మతి. ఈ విలువను గుర్తుచేసే సందేశంతోనే కిస్ దినం సార్థకం అవుతుంది. మొత్తంగా కిస్స్ దినం అనేది కేవలం ఒక రోజు సంబరం కాదు. అది ప్రేమకు సాన్నిహిత్యపు ముద్ర. నమ్మకానికి మౌన సంకేతం. భావోద్వేగాలను దగ్గర చేసే క్షణం. మాటలకంటే భావాలకు విలువనిచ్చే రోజు. ప్రేమను బాధ్యతగా, గౌరవంగా, మధురంగా చూడాల్సిన అవసరాన్ని గుర్తు చేసే రోజే కిస్ దిన

# జాతీయ మహిళా దినోత్సవం

మెదటి పేజీ తరువాయి

వాస్తవాలే. చట్టాలు ఉన్నా అమలులో లోపాలు ఉన్నాయి. మహిళలపై హింస, వేధిం పులు, భద్రత సమ స్యలు సమాజానికి సవాలుగా మారుతున్నాయి. ఈ పరిస్థితి మారాలంటే కేవలం చట్టాలు సరిపోవు. దృక్పథం మారాలి. కుటుంబాల్లోనే సమానత్వ విలువలు నాటాలి.మహిళా సాధికారత అంటే కేవలం ఉద్యోగం ఇవ్వడం కాదు. ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం మాత్రమే కాదు. నిర్ణయాల్లో భాగస్వామ్యం, స్వతంత్ర ఆలోచనకు గౌరవం, భద్రతతో కూడిన వాతావరణం ఇవి కలిసినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుంది. ఒక మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుంది. కుటుంబం బలపడితే సమాజం స్థిరపడుతుంది. అందుకే మహిళా సాధికారతను దేశాభివృద్ధి కోణంలో చూడాలి. విద్య మహిళ సాధికారతకు ప్రధాన ఆయుధం. బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించకపోతే సమానత్వం సాధ్యం కాదు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యలో మధ్యలోనే మానేయడం తగ్గించాలి. ఉన్నత విద్య, నైపుణ్యాల పెంపు, సాంకేతిక పరిజ్ఞానం మహిళలకు అందుబాటులో ఉండాలి. విద్య ద్వారా మాత్రమే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అదే సాధికారతకు పునాది. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది. నిర్ణయాల స్థాయిలో మహిళలు ఉండాలి. మహిళల సమస్యలను మహిళలే బలంగా ప్రతినిధ్యం వహించాలి. స్థానిక సంస్థల నుంచి జాతీయ స్థాయి వరకు మహిళల ప్రాతినిధ్యం పెరిగితే విధానాల్లో మార్పు వస్తుంది. ఇది సమాజానికి సమతుల్య దిశను ఇస్తుంది.భద్రత కూడా కీలక అంశం. భయం లేకుండా చదవడం, పని చేయడం, ప్రయాణించడం మహిళల హక్కు. భద్రత లేకపోతే సాధికారత అసంపూర్ణమే. అందుకే సమాజం మొత్తం కలిసి మహిళల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉంది. మహిళలపై జరిగే అన్యాయాలకు సహించని సంస్కృతి పెరగాలి.జాతీయ మహిళా దినోత్సవం ఒక రోజు కార్యక్రమంగా మాత్రమే మిగలకూడదు. ఇది నిరంతర ఆలోచనగా మారాలి. ప్రతి ఇంట్లో, ప్రతి కార్యాలయంలో, ప్రతి పాఠశాలలో సమానత్వం ఆచరణలో కనిపించాలి. బాలికలకు సమాన అవకాశాలు, మహిళలకు గౌరవం, నిర్ణయాల్లో భాగస్వామ్యం ఇవే నిజమైన మార్పు సూచికలు. మొత్తంగా మహిళా సాధికారత అంటే దేశ సాధికారత. మహిళలు బలంగా ఉంటేనే సమాజం బలంగా నిలుస్తుంది. గౌరవం, సమానత్వం, అవకాశాలు ఇవి మాటల్లో కాదు, ఆచరణలో కనిపించాలి. అదే జాతీయ మహిళా దినోత్సవం మనకు ఇచ్చే ప్రధాన సందేశం. మహిళలను గౌరవించే దేశమే నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. సామాజిక న్యాయం కోణంలో చూస్తే,



మహిళలకు సమాన హక్కులు కల్పించడం అత్యవసరం. చట్టాలు ఉన్నా, అవగాహన లోపం, అమలు సమస్యలు ఇంకా ఉన్నాయి. విద్యా వ్యవస్థలో, ఉద్యోగ రంగంలో, రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరింత మద్దతు అవసరం. స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపార అవకాశాలు మహిళల జీవితాలను మార్చగలవు.జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ అవగాహన కార్యక్రమాలు, చర్చలు, సదస్సులు నిర్వహిస్తారు. మహిళల సాధనలను గౌరవిస్తారు. కానీ ఈ రోజు ఒక సంబరంగా మాత్రమే మిగలకూడదు. ప్రతిరోజూ మహిళల పట్ల గౌరవం, సమానత్వ భావన ఉండాలి. కుటుంబాల్లోనే చిన్నప్పటి నుంచి బాలికలకు సమాన అవకాశాలు ఇవ్వాలి. లింగ వివక్షకు చోటు లేకుండా సమాజాన్ని తీర్చిదిద్దాలి.మహిళల భద్రత కూడా కీలక అంశం. భయం లేకుండా చదువు, ఉద్యోగం, సామాజిక జీవితం కొనసాగించే వాతావరణం ఉండాలి. భద్రత ఉన్నప్పుడే మహిళలు తమ ప్రతిభను పూర్తిగా వినియోగించగలరు. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అంశం.మొత్తంగా జాతీయ మహిళా దినోత్సవం ఒక సందేశాన్ని ఇస్తుంది. మహిళలను గౌరవించడం ఒక రోజు కార్యక్రమం కాదు. అది మన సంస్కృతి భాగంగా మారాలి. సమానత్వం మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలి. మహిళా సాధికారత అంటే దేశ సాధికారత. మహిళలు బలంగా ఉంటేనే సమాజం బలంగా నిలుస్తుంది. అదే నిజమైన అభివృద్ధి దిశ.

# ద్విచక్ర వాహన చోరీల ముఠా అరెస్ట్

మెదటి పేజీ తరువాయి





పరిధిలో చోరీలకు పాల్పడటంతో పాటు హైదరాబాద్ మడిపల్లి ప్రాంతంలో కూడా రెండు వాహనాలను అపహరించినట్లు విచారణలో తేలింది. ఈ నెల ఒకటో తేదీన సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో వాహనం చోరీ కావడంతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించారు. గవిచర్ల గ్రామం గుండు సమ్మయ్య ఆలయం వద్ద వాహన తనిఖీల సందర్భంగా చోరీ చేసిన వాహనాలతో ప్రయాణిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీలు అంగీకరించారు. నిందితుల సమాచారంతో పద్మాక్షమ్మ గుట్ట వద్ద దాచిన మిగిలిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులను డీసీపీ అభినందించారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న ముఠాకు చెక్ పడింది.

# గ్రామ పంచాయతీలకు రూ.646.46 కోట ఆర్థిక సంఘం నిధులు విడుదల

**-తొలి విడతగా రూ.259.36 కోట్లు**

**-తాజా విడతతో మొత్తం రూ.387 కోట్లు విడుదల**

**-పెండింగ్ నిధులు త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి**



హైదరాబాద్, ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ లోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యాయి. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల కాగా, తాజాగా మరో విడతగా రూ.387 కోట్లు విడుదలయ్యాయి. దీంతో రెండు విడతల్లో కలిపి మొత్తం రూ.646.46 కోట్ల నిధులు గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమయ్యాయి. ఈ నిధులతో గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతం లభించనుంది. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి అవసరాలకు ఈ నిధులు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.2,400 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలవారీగా నిధులు విడుదలవుతున్నాయి. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

# ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర నెల్లూరులో కొనసాగింపు

**- అక్కంపేట గ్రామంలో బహిరంగ సభ**

**- మన్రేగా కొనసాగించాలని లబ్ధిదారుల డిమాండ్**

**- కొత్త చట్టంపై గ్రామస్థుల విమర్శలు**





నెల్లూరు, ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ యాత్ర నేడు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొనసాగింది. సర్వేపల్లి నియోజకవర్గంలోని అక్కంపేట గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభకు ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కొనసాగాలని కోరారు. పేద ప్రజలకు ఉపాధి భరోసా కల్పిస్తున్న ఈ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలు చేయరాదని పేర్కొన్నారు. కొత్తగా తీసుకువచ్చిన వి బి జి రామ్ జి చట్టం పేదల జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని విమర్శించారు.మన్రేగా పునరుద్ధరణ కోసం కాంగ్రెస్ చేపట్టిన పోరాటానికి తాము మద్దతు తెలుపుతున్నామని గ్రామస్థులు ముక్తకంఠంతో ప్రకటించారు. పేద ప్రజల హక్కులను కాపాడేందుకు పోరాటం కొనసాగుతుందని సభలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

# తగ్గేదే లేదంటున్న అంబటి రాంబాబు..

**-అంబటి రాంబాబు పీటీ వారెంట్‌పై గుంటూరు కోర్టుకు హాజరు**

**-సత్తెనపల్లి లక్కీడ్రా కేసులో విచారణ**

**-కోర్టు ప్రాంగణంలో 'తగ్గేదేలే' వ్యాఖ్య**

**-భారీ బందోబస్తు మధ్య తరలింపు**



గుంటూరు, ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు అంబటి రాంబాబును పోలీసులు పీటీ వారెంట్‌పై రాజమండ్రి నుంచి గుంటూరు కోర్టుకు తరలించారు. సత్తెనపల్లిలో సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా టిక్కెట్ల అవినీతి కేసులో విచారణ కోసం ఆయనను న్యాయస్థానంలో హాజరుపరిచారు. పోలీసు వాహనం గుంటూరు కోర్టు ప్రాంగణానికి చేరుకున్న అనంతరం, వాహనం దిగే ముందు అంబటి రాంబాబు 'తగ్గేదేలే' అంటూ స్పందించారు. పుష్ప సినిమాలో అల్లు అర్జున్ చేసిన విధంగా వ్యాన్‌లో సీటుపై కూర్చుని గెడ్డం కింద చేయి పెట్టి స్టైల్‌గా స్పందించడం చర్చనీయాంశమైంది. ఆయనను కోర్టుకు తీసుకువచ్చిన సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి రాంబాబు గత నెల 31వ తేదీ నుంచి రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నారు. ఇప్పటికే రెండు కేసుల్లో న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అయితే, 2023లో లాటరీ ద్వారా అవినీతి జరిగిందని ఆరోపిస్తూ సత్తెనపల్లి జనసేన నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో సత్తెనపల్లి పోలీసులు గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేసి ఆయనను విచారణకు హాజరుపరిచారు. కేసు తదుపరి విచారణ కొనసాగుతోంది.

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సీపీఐ నేత నారాయణ స్పందన

**-తిరుమల సందర్శించి అధికారులతో చర్చ**

**-రాజకీయాలు మానేసి దోషులకు కఠిన శిక్ష విధించాలని సూచన**

**-నెయ్యిలో కల్తీ వాస్తవమని వ్యాఖ్య**

3



## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సీపీఐ నేత నారాయణ స్పందన

తరువాయి భాగం

తిరుమల, ఫిబ్రవరి 12 (మన ప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సీపీఐ జాతీయ నాయకుడు నారాయణ గురువారం తిరుమలను సందర్శించారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన అనంతరం జరిగిన విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందనేది వాస్తవమే అయినప్పటికీ, ఈ అంశంపై రాజకీయాలు చేయడం మానుకోవాలని నారాయణ సూచించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పవిత్రమైన అంశాన్ని రాజకీయ లాభం కోసం ఉపయోగించకూడదని అన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ భక్తులకు మానసిక వేదన కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించారు. బాధ్యతాయుతమైన అధికారులపై, మాజీ కార్యనిర్వాహక అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రాజకీయ వైరంగా మార్చడం తగదని సూచించారు. పవిత్రమైన లడ్డూల తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిన విషయం వాస్తవమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా పారదర్శక విచారణ జరిపి దోషులను శిక్షించాలని నారాయణ కోరారు.

## మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంఎలాంటి సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు: ఎస్పీ రోహిత్ రాజుశుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం సభలు,సమావేశాలు,విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం,బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయ జేశారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని అన్నారు.అభ్యర్థులు,ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గి పెట్టెలు, లైటర్,ఇంక్ బాటిల్స్,పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు..



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:మద్యం దుకాణాలు బంద్ పోలీస్ కమిషనర్ ఖమ్మంఫిబ్రవరి 13 న (శుక్రవారం) మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు. మైక్‌లు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు చేయడం, నిషేధిత ఫోటోలు, సింబల్స్, ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిషేధమని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టుకోవడం, టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదేవిదంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా:గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ఉండాలి.నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ నితికాపంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు, ఎలాంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, కౌంటింగ్ కేంద్రాల వెలుపల 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలులో ఉంటుందని తెలిపారు. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీంలు, డాగ్ స్క్వాడ్ టీమ్స్, బాంబు డిస్పోసల్ టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచనునట్లు చెప్పారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎస్పీ ప్రజలకు, అభ్యర్థులకు, గెలిచిన వారిని ఉద్దేశించి ముఖ్య సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి అని,ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చటం, ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు అని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం అని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలు,అల్లర్లు సృష్టించే వారిని, నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిని రిమాండ్ లోకి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించుట కొరకు సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి అని,ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## తిరుమల లడ్డూ కల్తీపై బాలినేని వ్యాఖ్యలు

**-"ఇంతటితో అంశాన్ని వదిలేయడం మంచిది"**

**-హిందువుల మనోభావాలు దెబ్బతినొద్దని సూచన**

**-తప్పు చేసిన వారిని దర్యాప్తు సంస్థలు చూసుకుంటాయని వ్యాఖ్య**



అమరావతి, ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి): తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఈ అంశంపై అధికార పక్షం, వైసీపీ మధ్య మాటల యుద్ధం జరుగుతున్న వేళ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఇప్పటికే స్పష్టంగా చెప్పారని బాలినేని పేర్కొన్నారు. ఈ విషయంపై పదేపదే చర్చించడం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. ఇంతటితో ఈ అంశాన్ని ముగించడం మంచిదని సూచించారు. ఎవరైనా తప్పు చేసి ఉంటే వారి విషయాన్ని శ్రీ వేంకటేశ్వరస్వామి, దర్యాప్తు సంస్థలు చూసుకుంటాయని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని ఉపయోగించకూడదని ఆయన పరోక్షంగా సూచించారు. అదేవిధంగా ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగించాలనేది పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయిస్తారని బాలినేని తెలిపారు. పార్టీ నిర్ణయాలను అనుసరించడమే తమ విధి అని ఆయన స్పష్టం చేశారు

## స్ట్రాంగ్ రూమ్ సెంటర్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లాఆర్డర్



మనప్రజాప్రతినిధి// ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఎదులాపురం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ / స్ట్రాంగ్ రూమ్ ను అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు సందర్శించి భద్రత ఏర్పాట్లనుపరిశీంచారు. స్ట్రాంగ్ రూమ్ కు రక్షణ కల్పిస్తున్న ఆర్మ్మర్ ఫోర్స్ గార్డు ను తనిఖీ చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## నాలుగు లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తాం

**-మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలి**

**-పేర్ల నాగయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి**



మనప్రజాప్రతినిధి తేదీ 12 26 గురువారం తిరుమలగిరి: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా మతోన్మాద ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వం, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేంతవరకు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించేంతవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మరియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కార్మికుల శ్రమను బడా పెట్టుబడిదారులకు, కార్పొరేటు శక్తులకు దోచిపెట్టేటందుకు 27 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తేవడం జరిగిందని, ఈ నాలుగు లేబర్ కోడ్ చట్టాలు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, కార్మికులపై అదనపు పని భారం పడే ప్రమాదం ఉన్నందున లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేసినారు. అంతేకాకుండా భీమరంగంలో 100% ప్రైవేట్ పెట్టుబడుదారులకు ఒప్ప చెప్పడం వలన సామాన్యుడి జీవిత భద్రత గాలిలో దీపం చందంగా తయారవుతుందని ఆయన హెచ్చరించారు. ఎలాంటి సుంకాలు లేకుండా విదేశీ ఉత్పత్తులను కూడా దేశంలోకి ఆహ్వానించడం అంటే భారతదేశ చిరు వ్యాపారులను దెబ్బతీయడమేనని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 70 శాతం వ్యవసాయ కార్మికులను మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం వలన, గ్రామీణ వ్యవసాయ కార్మికులను దిక్కులేని వారిగా నడిరోడ్డుపై వదిలేయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా ఉద్యమాలపై నిరంకుశ అణిచివేతను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యుడు కందుకూరి కొండయ్య, టి యు సి ఐ డివిజన్ కార్యదర్శి పరిపటి ఏకవరెడ్డి, ఉపాధ్యక్షులు గోపు సుధాకర్ రెడ్డి, అరుణోదయ కళాకారుడు డప్పు రవి, హమాలీ యూనియన్ నాయకులు దాసు, ఆటో యూనియన్ నాయకులు చింతకాయల లక్ష్మయ్య, మామిడి గట్టయ్య, ఎస్ కే పాషా, నర్రా శ్రీనివాస్, గజ్జి లక్ష్మయ్య,బొబ్బలి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పొలంలో తెగిపోయి వేలాడుతున్న విద్యుత్ తీగలు

**-పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**-ప్రమాదాల నుండి కాపాడాలని రైతుల వేడుకోలు**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలోని తోకల గట్టుమల్లయ్య,తోకల కొముర‌య్య,దొండకాయల కిష్టయ్య, అబ్బు ప్రభాకర్, మండేపల్లి సారయ్య లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాల దగ్గర చేతికందేలా విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాటు వేస్తుంటే తీగలు తెగి పడడంతో రైతులు,కూలీల మీద పడే ప్రమాదం నుంచి తప్పించుకున్నామన్నారు.మధ్యలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి కాపాడాలని విద్యుత్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభం వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్, జిబి జీ రామ్ జి చట్టం జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలి

### -విజయవంతం అయిన జాతీయ సమ్మె.
### -సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

మన మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల,జనగామనియోజకవర్గం:జనగామ నియోజక వర్గం, నాలుగు లేబర్ కోడ్స్,జిబిజి రామ్ జి చట్టం,విత్తన చట్టం రద్దు చేయాలని,ఎనమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఈరోజు దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె చేర్యాల లో విజయంవంతం







అయ్యిందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధా నాలను,కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న ఇరవై తొమ్మిది చట్టాలను కొన సాగించాలని, ఎనమిది గంటల పని విధానం అమలు చేయాలని,ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ జిబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని,జాతీయ విత్తన చట్టం,విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమ్మెలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ , చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్,కార్మికులకు మద్దతు గా సమ్మె లో పాల్గొని మాట్లాడారు,ఈ సమ్మె లో మధ్యాహ్న భోజన కార్మికులు ఓర్గల్ వేంకటవ్వ,తాడూరి సౌభాగ్యలక్ష్మీ,కోలిపాకయాదవ్వ,పోలోజు పద్మ,తాడూరి నర్సింలు,రజిత పద్మ,గ్రామ పంచాయతీ వర్కర్స్ బాల్ నర్సయ్య, బిక్షపతి,లింగయ్య, అంగన్వాడీ నాయకులు వర్కర్స్ హెల్పర్స్ సుజాత,రాజేశ్వరి, వెంకట లక్ష్మీ,చంద్రకళ,ఐకేపీ వివో ఏ చంద్రం,మంతపూరి జ్యోతి,మల్లీశ్వరి,యాదమ్మ, కిసరి కవిత,బండకింది శ్రీలత,లక్ష్మీ,తేజ,పర్ష రాములు,పద్మ, నర్సింలు,లత,సుకన్య, రజిత,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

### -ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే అశోక్ -చేర్యాలలో సార్వత్రిక సమ్మె ఏఐటీయూసీ నిరసన



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ(బీఓసీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండలంలోని గుర్జకుంట క్రాస్ కొమురవేల్లి కమాన్ వద్ద జాతీయ రహదారిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పన్నెండు సంవత్సరాల కాలంలో కష్టజీవులు కార్మిక వర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలను చట్ట సవరణ పేరుతో సవరించి కార్మిక వర్గానికి రావలసిన హక్కులను కాలరాస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కింద ఇరవై ఆరు వేలు ఇవ్వాలని,కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులను సంఘటితం చేయడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు.చట్టాల సవరణ ద్వారా కార్మికులకు వచ్చే సౌకర్యాలు సర్వం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి,నలభై నాలుగు కార్మిక చట్టాలను అమలుపరచాలని డిమాండ్ చేశారు.పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని,రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని నట్టేట ముంచారని మండిపడ్డారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకుంటే దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య,సీపీఐ డివిజన్ నాయకుడు వలబోజు నర్సింహా చారి,సిపిఐ మండల కోశాధికారి నంగి కనకయ్య,ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్,మహిళా సమాఖ్య మండల నాయకురాలు సుంకోజు రజిత,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు బియ్య బాలరాజు,హమాలీ వర్కర్ యూనియన్ నాయకులు నంగి సత్తయ్య,సుంచు కనకరాజు,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి..!

### -తండా గ్రామపంచాయతీలకు సేవాలాల్ జయంతికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.
### -లావుడియా చిన్న నాయక్ (రాజు )నాయక్,సర్పంచ్ పంతులు తండా

హుస్నాబాద్ ఫిబ్రవరి మనప్రజాప్రతిని12: బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి యొక్క 287 వ జయంతి (బాగ్ బండార్) కార్యక్రమం ఫిబ్రవరి 15 న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని అదేవిధంగా గిరిజన తండా (బంజారా )గ్రామపంచాయతీ లకు ప్రత్యేక నిధులను కేటాయించాలని గిరిజన నాయకుడు మైసమ్మ వాగుతండా సర్పంచ్ భూక్య కృష్ణ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాని కివిజ్ఞప్తి చేశారు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రత్యేక బంజారా గిరిజన గ్రామ పంచాయతీలల్లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి జరుపుకోవడానికి నిధులను కేటాయించందని. ఇదే పరంపరను సాగిస్తూ బంజారా గిరిజన గ్రామ పంచాయతీలకు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి జరుపుకోవడానికి ప్రత్యేక నిధులను కేటాయించి మా సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.




## కొమురవెల్లి దేవస్థానం హుండీ లెక్కింపు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం, కొమురవెల్లి పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి, వెంకటేష్.ఇరవైఒక రోజుల హుండీ ఆదాయం నగదు (90,42,186/-)తొంబై లక్షల నలభై రెండు వేల నూట ఎనభై ఆరు రూపాయలు,మిశ్రమ బంగారం( 47 గ్రాఎ)నలభై ఏడు గ్రాములు,మిశ్రమ వెండి(005)ఐదు కిలోలు,హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సేవ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వెంకటేష్,శ్రీమతి పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్, దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్,ఆర్. సుదర్శన్,ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్,ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహ రెడ్డి,సార్ల లింగం,బొచ్చు ఎల్లయ్య,ఏ.మల్లేశం,వంగిరి వరలక్ష్మి,నాగరాజు, పర్యవేక్షకులు చంద్రశేఖర్ మరియు ఆలయ అర్చకులు,సిబ్బంది,పోలీస్ సిబ్బంది,స్వర్ణకారుడు నర్సింహాచారి,ఎస్.బి.ఐ బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కడవేరుగు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు.పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని.గౌరవ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,నాయకత్వంలో ప్రభుత్వం సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కట్టుబడి ఉందనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించడం జరుగుతోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,మాజీ చైర్మన్లు,కడవేరుగు గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు బాలచంద్రం,యూత్ కాంగ్రెస్ నాయకులు వినీత్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.





పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

## కేంద్ర ప్రభుత్వంపై కార్మికులు సమ్మె విజయవంతం

### -నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు పోరాటాలు ఆగవు
### -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి
### -కొమురవెల్లి మండలం గ్రామాల్లో ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికుల తో ర్యాలీ
### -ఎంపీడీవో ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం, కార్మికులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే కేంద్ర బిజెపి ప్రభుత్వం పై కార్మికులు జంగ్ సైరన్ మోగిస్తారని,నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు పోరాటాలు ఆగవని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డిఅన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక ఉద్యోగ సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా కొమురవెల్లి మండలంలో అన్ని రంగాల గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో కొమురవెల్లి పోలీస్ బొమ్మ నుండి సిఐటి జెండాలతో భారీ ప్రదర్శన ఎంపీడీవో ఆఫీస్ దగ్గరకు పోయి ఆఫీస్ ముందు బైఠాయించి నిరసన తెలిపినారు.లేబర్ కోర్స్ రద్దు చేయాలని ఇరవై తొమ్మిది,కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్మికులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు ఉద్యోగ భద్రత,యూనియన్ మరియు అనేక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.వెంటనే లేబర్ కోర్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు కనీస వేతనం ఇరవై ఆరు వేలకు పెంచాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని లేనిపక్షంలో జంగ్ సైరన్ మోగిస్తారని అన్నారు.కార్మికులు హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు తప్ప మరో మార్గం లేదని అన్నారు ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా కొనసాగితే మండలంలో అన్ని రంగాల కార్మికులను చైతన్యం చేసి చైతన్యం చేసి ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడి కృష్ణారెడ్డి,ఐద్వా మహిళా జిల్లా కార్యదర్శి అత్తిని శారద, మచ్చ పారిశ్రామిక సహకార సంఘం మాజీ డి ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ తేలు ఇస్తారీ,సిఐటియు నాయకులు,గ్రామ కార్యదర్శులు, నాయకులు,అన్ని రంగాల కార్మికులు,మల్లేశ్వరి, ప్రేమలత, రోడ్డనరసింహులు,సాయిలు,యాదగిరి,రాజలింగం, కృష్ణ,రాజు, శ్రీశైలం,మెతుకు రమేష్, దండు రవి,మండల నాయకులు పుల్లంపల్లి సాయిలు ,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్,ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కర్రోళ్ల లెనిన్ రాజ్, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ కార్మికులు,కరోబార్ ఫీల్డ్ అసిస్టెంట్ వివోలు,సిఏలు,ఉపాధి కూలీలు,హమాలీలు,వాటర్ మెన్స్,అన్ని రంగాల కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో

హుస్నాబాద్ ఫిబ్రవరి// మన ప్రజాప్రతినిధి. 12): తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట వారి అద్వర్యంలో శ్రీరామ్ తండా గ్రామము అక్కన్నపేట్ మండలం నందు కొత్త రకం జొన్న పి.వై.పి.ఎస్-2 (పాలెం పచ్చ జొన్న-1) సాగుపై రైతు పొలంలో పద్ధతి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట శాస్త్రవేత్త పల్లవి మాట్లాడుతూ పాలెం పచ్చ జొన్న-1 అనే రకం బానోత్ సంతోష్ అనే రైతు పొలంలో పరీక్షించడం జరిగింది. ఈ రకం వానాకాలం మరియు యాసంగి కాలాల సాగుకు అనుకూలంగా ఉంటుంది. పి.వై.పి.ఎస్-2 జొన్న రకం పంట కాలం సుమారు

# వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో

హుస్నాబాద్ ఫిబ్రవరి// మన ప్రజాప్రతినిధి. 12): తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట వారి అద్వర్యంలో శ్రీరామ్ తండా గ్రామము అక్కన్నపేట్ మండలం నందు కొత్త రకం జొన్న పి.వై.పి.ఎస్-2 (పాలెం పచ్చ జొన్న-1) సాగుపై రైతు పొలంలో పద్ధతి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట శాస్త్రవేత్త పల్లవి మాట్లాడుతూ పాలెం పచ్చ జొన్న-1 అనే రకం బానోత్ సంతోష్ అనే రైతు పొలంలో పరీక్షించడం జరిగింది. ఈ రకం వానాకాలం మరియు యాసంగి కాలాల సాగుకు అనుకూలంగా ఉంటుంది. పి.వై.పి.ఎస్-2 జొన్న రకం పంట కాలం సుమారు 100110 రోజులు తక్కువ ఎత్తు పెరుగుతుంది. ఈ రకం గింజ బూజు తెగులును, మొవ్వ చంపు ఈగ, కాండం తొలుచు




పురుగులను తట్టుకుంటుంది, దిగుబడి ఎకరానికి 10 -12 క్వింటాళ్ళ వరకు వస్తుందని, దీనిని పశువుల మేతకు ఉపయోగించినట్లైతే ఎకరానికి 50-55 క్వింటాళ్ళ చొప్ప వస్తుందని, ఈ రకం రైతులకు వివిధ పంటలకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ వెంకటేష్, ఉప సర్పంచ్ రాజు, పంచాయతి సెక్రటరీ సంపత్ మరియు శ్రీరామ్ తండా గ్రామ రైతులు 20 మంది పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ కౌంటింగ్ ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఖమ్మంనిబంధనల ప్రకారం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# హిందూపురం ఎమ్మెల్యేకి ఆహ్వానం.... ఎమ్మెల్యే బొజ్జల....

ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజక వర్గం: అమరావతిలో ఈ రోజు హిందూపురం శాసనసభ్యులు మా ప్రియతమ నాయకులు నందమూరి బాలకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ వారికి ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి





# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం..

నంగునూరు మండలం పిబ్రవరి 12 ప్రజా ప్రతినిధి:నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని సర్పంచ్ శనిగరం స్వాతి బాబు అన్నారు. నంగునూరు మండల పరిధిలోని నర్మేట గ్రామంలో గ్రామపంచాయతీ సహకారంతో 27 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వీయారక్షణ కోసం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విక్రమ్,కార్యదర్శి సురేష్ రెడ్డి,వార్డు పుర్ర రాజు సభ్యులు గంధమాల శ్రీకాంత్ వీరన్నపేట వంశీ ప్రదీప్ గౌస్ సిసి కెమెరాల బృందం తదితరులు పాల్గొన్నారు



## స్త్రీశక్తి మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మనప్రజాప్రతినిధి// తేదీ 12/02/2026: తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శ్రీ శక్తి మహిళా భవనానికి స్థానిక సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య (కిషన్) గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గారుల ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చే

# నూతన బాధ్యతను స్వీకరించిన గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా : గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నియమితులైన రెడ్డివారి గురవారెడ్డి ఈరోజు చిత్తూరులోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన నూతన చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి. చిత్తూరులోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో మొదటగా చైర్మన్గా విచ్చేసిన రెడ్డి వారి గురువారెడ్డికి పార్టీ నాయకులు గ్రంథాలయ ఉద్యోగులు అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పూర్ణకుంభంతో వేదమంత్రోత్సర్ల మధ్య పూలు చల్లుతూ శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం గురువారెడ్డి చైర్మన్గా తన ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంటు పార్టీ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ శ్రీకాళహస్తి పార్టీ నాయకులు సుబ్రమణ్యం రెడ్డి శివశంకర్ రెడ్డి పున్నారావు గ్రంథాలయ కార్యదర్శి శర్మ అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించి తన సీట్లో కూర్చుని పలు విషయాలపై గ్రంథాలయ అభివృద్ధిపై చర్చించి జిల్లా గ్రంథాలయానికి సంబంధించిన బడ్జెట్ సమావేశానికి సంబంధించి తేదీని ఆమోదించిన సంతకం చేయడం జరిగింది గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేసిన అనంతరం ఆ సందర్భంగా రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు . విద్యాశాఖ నారా లోకేష్ . దైవ సమానులైన ప్రముఖ సినీ నటులు నందమూరి బాలకృష్ణ . బీసీ వర్గానికి చెందిన వన్ని రెడ్డి సామాజిక వర్గానికి చెందినటువంటి నన్ను ప్రోత్సహించి గ్రంథాలయ ఉమ్మడి జిల్లా సంస్థ చైర్మన్ గా ప్రకటించడానికి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి శాసనసభ్యుల నాయకుల అందరి ప్రోత్సాహంతో గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో పయనించే విధంగా చేస్తానని చెబుతూ ముఖ్యమంత్రి . విద్యాశాఖ మాత్యులు వారిసహకారంతో ఆలోచనలతో డిజిటల్ లైబ్రరీ చేసే విధంగా ప్రణాళిక రూపకల్పన చేసి గ్రంథాలయాలను ముందుకు తీసుకుపోయి పాఠకులకు ప్రజలకు మెరుగైన సౌకర్యాల్ని కల్పిస్తామని తెలియపరుస్తున్నామన్నారు అదేవిధంగా తిరుపతిలో నాలుగో తారీఖు జరిగిన ప్రమాణస్వీకారం రోజున హాజరైన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వేలాదిగా వచ్చి నన్ను ఆశీర్వదించడం వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు అదేవిధంగా పార్టీ ఇచ్చిన అవకాశాన్ని నిరంతరం గ్రంధాల అభివృద్ధికి ఉమ్మడి జిల్లాలో పనిచేసే అటు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు కి మంత్రివర్యులు నారా లోకేష్ కి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చి నిరంతరం పనిచేసే గ్రంథాలయ అభివృద్ధికి శక్తివంచను లేకుండా కృషి చేస్తామని అన్నారు అనంతరం చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రెడ్డి వారి గురువారెడ్డిని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు రాష్ట్రమొదిలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి న్యాయవాది సురేంద్ర కుమార్ మాజీ కౌన్సిలర్ ఉదయ్ మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రి జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ శ్రీకాళహస్తికి చెందిన పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి శివశంకర్ రెడ్డి పున్నారావు సూరి నాయుడు బాలాజీ రెడ్డి మురుగన్ దొరై రాజ్ మునయ్య రాఘవులు యాదవ్ ఈశ్వర్ రెడ్డి తులసి కుమార్ పట్టాభి సుబ్రహ్మణ్యం సోమశేఖర్ శంకర్ రెడ్డి తదితరులతోపాటు పెద్ద ఎత్తున చిత్తూరుకి పట్టణానికి చెందిన బీసీ నాయకులు వన్ని కుల క్షత్రియ నాయకులు హాజరై గురువారెడ్డిని శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా గ్రంథాలయ కార్యదర్శి శర్మ గ్రంథాలయ ఉద్యోగ సంఘ నాయకులు రవీంద్రబాబు శివప్రసాద్ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు లలితమ్మ విజయ్ కుమార్ జనార్ధన్ తో పాటు పలువురు శాలువా పూలమాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి జిల్లా కార్యదర్శి శర్మ అధికారులతో కలిసి నూతనంగా జడ్పీ కార్యాలయం పక్కన నిర్మిస్తున్నటువంటి జిల్లా గ్రంథాలయ భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలను అధికారుల ద్వారా తెలుసుకుంటూ తగు సూచనలను అందిస్తూ త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని పాఠకులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అని అన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా:కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్.కొమరం భీమ్ ఆసిఫాబాద్, కాగజ్నగర్ లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు (కౌంటింగ్)ను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు కాగజనగర్ పట్టణంలోని డి.ఎ.వి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ కెమెరాలు, కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా మూడు అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేయాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ రోజున కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలులో ఉంటుందని, అనధికార వ్యక్తులకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది తప్ప మరెవ్వరూ కౌంటింగ్ కేంద్రాల పరిధిలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారుఅలాగే కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతర నిఘా, గస్తీ, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజనగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, కాగజనగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ గజానంద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన చర్యలు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:కల్లూరు ఏసీపీ కార్యాలయంకల్లూరు మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా పారదర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ల వద్ద 24ఐ7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, ఇతర అనధికార వస్తువులు నిషేధించబడా యని,ఐడి కార్డులు కలిగిన ఎన్నికల సిబ్బంది, ఆమోదించబడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు, ఆటంకాలకు అనుమతించ బడదని అన్నారు. ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.





# స్త్రీశక్తి మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన





మనప్రజాప్రతినిధి// తేదీ 12/02/2026: తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శ్రీ శక్తి మహిళా భవనానికి స్థానిక సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య (కిషన్) గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గారుల ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు వినియోగించుకొవాలి అన్నారు సంఘాలు అభివృద్ధి చెందాలని కో రారు. మహిళలు తమ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రభుత్వం తాటిపాముల గ్రామానికి సంఘ బంధం 1 సంఘ బంధం 2 భవనాలు మంజూరు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ సోమయ్య, పంచాయతి రాజ్ ఏ ఈ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, సంఘ బంధం అధ్యక్షురాలు తాటిపాముల కవిత కార్యదర్శి కోల జ్యోతి కోశాధికారి అంజమ్మ, నాయకురాళ్ళు ఎస్.కె. రజియా, గ్రామ పెద్దలు సిహెచ్ సోమయ్య డి కృష్ణ పి.యాదగిరి, ఎర్ర యాదగిరి, సుదర్శన్, కిష్టయ్య, వివోఏ మల్లేష్, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు మహిళా సంఘం నాయకురాళ్ళు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

**-పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**-ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్**

**-వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



మనప్రజాప్రతినిధి/ రాజన్నసిరిసిల్ల,:మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు ఉన్నారు.




# 11/6 కాలువ అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి

## బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 12 ఫిబ్రవరి : ఇల్లంతకుంట మండలం లోని పెద్ద లింగాపూర్ గ్రామంలో రంగనాయక సాగర్ 11/6 కాలువ అసంపూర్తి పనులను పూర్తి చేయాలని రైతులు చేపట్టిన మూడవరోజు రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వము 11/6 కాలువ పనులను పూర్తి చేయడంలో విఫలమయ్యాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇల్లంత కుంట తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు గత సంవత్సరం 19 రోజులు దీక్ష చేశారని గుర్తు చేశారు. దీక్ష విరమింప చేయడానికి ఇల్లంతకుంట మండల తహసిల్దార్ ఎండి ఫారుక్ గారు అసంపూర్తి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ మరియు నిధులు విడుదల అయ్యాయని, వారంలో పనులు ప్రారంభమవుతాయని అబద్ధం చెప్పారన్నారు. అది నమ్మిన రైతులు దీక్ష విరమణ చేశారని, సంవత్సరం గడుస్తున్న ఎటువంటి కదిలికలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. అసంపూర్తి పనులు పూర్తయితే 10 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కాలువ నీరు వస్తుందని నమ్మకంతో ప్రస్తుతం కూడా అనేకమంది రైతులు పంట సాగు చేశారని కొద్ది రోజుల్లో నీటి ఎద్దడి ప్రారంభం కాబోతుందని నివారణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. పంటలు ఎండిపోకుండా తాత్కాలిక పంపింగ్ సిస్టంను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఒక 100 మీటర్ల తాత్కాలిక పంపింగ్ సిస్టం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేస్తే పంటలు ఎండిపోకుండా కాపాడిన వారవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా కాలువ పనులు ఆగిపోవడం వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కరికె నవీన్ , గాదె మధుసూదన్, పయ్యావుల బాలయ్య, పలుమారు రవి, కంటము రవి ,రాజిరెడ్డి , ఎల్లం, శ్రీనివాస్,మల్లేశం నాయకులు దుద్దెడ రాజు, భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులు కుడుముల శ్రీహరి, మారవేణి రాజు, తుమ్మలపల్లి కమలాకర్ రావు, దాసరి యాదగిరి, బర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి బాసట

## ఆర్థిక సాయం అందజేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల,:విధి ఆడిన వింత నాటకంలో ఒకవైపు కన్నప్రేమను కోల్పోయి, మరోవైపు ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న ఒక తల్లి దీనగాథ ఇది. రాజన్న సిరిసిల్ల జిల్లా శివనగర్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న ఎం. నికేష్ అనే విద్యార్థి గత ఏడాది డిసెంబర్ 24న ప్రమాదవశాత్తూ నీటి సంపులో పడి మరణించిన సంగతి తెలిసిందే.కన్నకొడుకు దూరమైన బాధ నుంచి కోలుకోకముందే, నికేష్ తల్లి లావణ్య ప్రస్తుతం క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతు న్నారు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్సకు అవసరమైన ఖర్చులు భరించలేక ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కదిలించిన విషాదం.. మానవత్వం చాటుకున్న బడిలావణ్య గారి దయనీయ స్థితిని చూసి చలించిపోయిన శివనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చారు.ఉపాధ్యాయ బృందం: ₹8,500పాఠశాల విద్యార్థులు: ₹2,000మొత్తంగా ₹10,500 నగదును ఆమెకు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.దాతలకు విన్నపంఒకవైపు కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖం, మరోవైపు క్యాన్సర్ చికిత్సకు అవసరమైన ఆర్థిక భారం ఆమెను కుంగదీస్తున్నాయి. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఉదార స్వభావంతో స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని పాఠశాల సిబ్బంది మరియు స్థానికులు కోరుతున్నారు.సహాయం చేయదలచిన వారు ఈ క్రింది నెంబర్ ద్వారా నేరుగా సంప్రదించవచ్చు లేదా ఫోన్ పే (ఫోన్ పే) చేయవచ్చుపేరు: లావణ్యఫోన్ పే నంబర్: 7673942449

# నాలుగు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆందోళన



మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 12:సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేసి, పూర్వం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి మాట్లాడుతూ, కొత్త కార్మిక చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులు క్షీణిస్తున్నాయని, భద్రతా ప్రమాణాలు తగ్గుతున్నాయని, వేతనాలు మరియు సంక్షేమ పథకాల అమలులో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మరియు లక్ష్మి, సులోచన, రవి, బాలరాజు, నెల్లూరు బాలమణి, యశోద, సరూప, యాదగిరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, సఫాయి కార్మికులు మరియు వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలిపారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలని కదం తొక్కిన కార్మికులు



ప్రజాప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం:కార్మికుల 'సమ్మె సక్సెస్'మోడీకి వ్యతిరేకంగా ఏకమైన గొంతుకలు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సమ్మె విజయవంతానికి సమస్త కార్మిక లోకం కదిలింది. కార్మికుల గొంతుకలు ఒక్కటై నినాదాలతో హోరెత్తించారు. ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికను పంపారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ చేపట్టారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్యలు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్‌వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ప్రజాధనంతో